ChimataMusic.com

# నీకేలా ఇంత నిరాశా??

**చిత్రం: ఆరాధన (1976)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: దాశరథి**

**సంగీతం: సాలూరి హనుమంతరావు**

---

**పల్లవి:**

నీకేలా ఇంత నిరాశా?? నీకేలా ఇంత నిరాశా??

నీకేలా ఇంత నిరాశా?? నీకేలా ఇంత నిరాశా??

ఈ కన్నులలో కన్నీరేల?? అంతా దేవుని లీల!!

అంతా దేవుని లీల!!

నీకేలా ఇంత నిరాశా?? నీకేలా ఇంత నిరాశా??

**చరణం 1:**

ఆశనిరాశలు దాగుడుమూతల ఆటేలే ఈ లోకం..

ఆటేలే ఈ లోకం..

కష్ట సుఖాల కలయికలోనే ఉన్నదిలే మాధుర్యం..

జీవిత మాధుర్యం..

చీకటి కొంత, వెలుతురు కొంత..

ఇంతే జీవితమంతా.. ఇంతే జీవితమంతా!!

నీకేలా ఇంత నిరాశా?? నీకేలా ఇంత నిరాశా??

**చరణం 2:**

నీ మదిలోని వేదనలన్నీ.. నిలువవులే కలకాలం..
నిలువవులే కలకాలం..
వాడిన మోడు పూయక మానదు.. వచ్చును వసంతకాలం..
వచ్చును వసంతకాలం!!

నీతో కలిసి నీడగ నడిచే.. తోడుగ నేనున్నాను..
నీ తోడుగ నేనున్నాను!!

నీకేలా ఇంత నిరాశా?? నీకేలా ఇంత నిరాశా??